

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

06 అక్టోబర్ 2025 పేజీలు : 08 సోమవారం






## ఎవరేం చెప్పినా.. సరే
# ఐ డోంట్ కేర్ !



**బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించి తీరుతాం**
**ఇదీ బార్ యజమానుల నిర్వాకం**

**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణంలో పుల్లారెడ్డినగర్, విద్యాసంస్థలు.. సత్యనారాయణ గుడి మధ్యలో ఒక బార్ అండ్ రెస్టారెంట్ నిర్మిస్తున్నారు. ఇక్కడ బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించకూడదని.. నిర్మిస్తే ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు, గుడికి వస్తున్న భక్తులపై మద్యం సేవించిన వారు దాడులు చేసేందుకు అవకాశం ఉందని, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుందని ఆ ప్రాంత ప్రజలు స్థానిక ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించి తమ నిరసన తెలిపారు. అయినప్పటికీ కూడా ఈ ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు తమ పనులు చేసుకుంటున్నారు. స్థానిక విద్యాసంస్థలు, అక్కడ నివసిస్తున్న ప్రజలు, గుడికి వచ్చే భక్తులు జిల్లా కలెక్టర్‌ను కూడా కలిశారు. దీనిపై ఏ అధికారి కూడా స్పందించకపోవడంతో ప్రజలు విశ్వమయం చెందారు. అంతేకాకుండా పక్కనే గుడి, విద్యాసంస్థలు ఉన్నప్పటికీ ఈ బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించడంలో ఎవరి ప్రమేయం ఉందని, రాజకీయ నాయకులా.. ప్రభుత్వ అధికారులా.. అసలు ఒక భవనం నిర్మించేందుకు ప్లాన్ తీసుకుంటారు, ఆ ప్లాను ఎవరు కూడా ఇంటిని నిర్మించేటప్పుడు గేటు ముందు ఆ ప్లాన్‌ని ప్రదర్శన చేయరు. కానీ

-మిగతా 2లో


## జనసేన అధినేత కోసం
# ప్రత్యేక పూజలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

స్థానిక ఆమణి గార్డెన్స్‌లోని అభయ ఆంజనేయ స్వామి గుడిలో, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్.. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుట పడిన సందర్భంగా పూజలు చేసి, పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి సేవలు అందించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అభిషేకం, ఆకుపూజ, మణిశోక్త హెూమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుణుకుల కిషోర్, గుర్రం కిషోర్, పవన్ యాదవ్, వర్షాచలం రాజేష్, పోలయ్య, పెనేటి శ్రీకాంత్, ప్రశాంత్, దివానం సురేష్ బాబు, హర్ష, చంటి, మహేష్, బోస్, భరత్, వీర మహిళ లత పాల్గొన్నారు.

## నెల్లూరులో వైసీపీ జెండాను
# రెపరెపలాడించాలి



- టీడీపీకి ఇప్పటికే ముచ్చెమటలు
- ఇప్పటికే రాష్ట్రస్థాయి సర్వేల్లో వైసీపీ ముందంజ
- డివిజన్ల వారీగా వైసీపీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పర్వత రెడ్డి అడుగులు
- వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, ముఖ్య నేతలతో సమావేశం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సహజ సిద్ధమైన ఓటు బ్యాంకుతోపాటు.. ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యూహాత్మక ఎత్తులతో పార్టీ బలోపేతమైంది. అధికార పార్టీ నేతలకన్నా ఎమ్మెల్సీ నివాసం వద్ద ప్రతిరోజు వచ్చే ప్రజలు, కార్యకర్తల సంఖ్య అధికంగా ఉండడం గమనార్హం. డివిజన్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో వైసీపీ కార్యకర్తలతో పాటు డివిజన్ ఇంచార్జిలతో పర్వత రెడ్డి ఆదివారం తన సిటీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూటమి

-మిగతా 2లో

## అర కిలో వెండి
# ఆఫర్



- శ్రీ బుద్ధ భగవాన్ ప్లాటినం సిటీ లేఔట్ అందరికీ అందుబాటు ధరలతో..
- ఎగబడుతున్న కస్టమర్లు
- భువనేష్ లైఫ్ స్పేస్ సంస్థ అధినేత కాకు బాబురావు

02

# టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్



మంత్రి నారాయణ

- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి
- అందుబాటులో ఉండే వారే నాకు దగ్గరగా ఉంటారు
- కార్యకర్తల సమీక్షలో మంత్రి నారాయణ వెల్లడి


**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలని కార్యకర్తలు భాగస్వాములై ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో

-మిగతా 2లో

# అర కిలో వెండి ఆఫర్





**నెల్లూరు సిటీ/బుచ్చి, మేజర్‌న్యూస్ :**

- శ్రీ బుద్ధ భగవాన్ ప్లాటినం సిటీ లేఔట్ అందరికీ అందుబాటు ధరలతో..
- ఎగబడుతున్న కస్టమర్లు
- భువనేష్ లైఫ్ స్పేస్ సంస్థ అధినేత కాకు బాబురావు

భువనేస్ లైఫ్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ బుద్ధ భగవాన్ ప్లాటినం సిటీ లేఔట్‌లో ఆదివారం సంస్థ అధినేత కాకు బాబురావు దంపతులు కస్టమర్లు ప్రతినిధులతో కలిసి అట్టహాసంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం రేబాల మధ్యలో శ్రీ బుద్ధ భగవాన్ ప్లాటినం సిటీ లేఔట్‌ను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ భూమిపూజ అనంతరం సంస్థ అధినేత బాబురావు మాట్లాడుతూ.. బాంబే రోడ్డుకి అతి దగ్గరలో బుచ్చి మున్సిపాలిటీ పరిధిలో ఈ లేఔట్ నుడా అప్రూవల్‌తో వెంచర్ను ప్రజలకు అన్ని విధాలుగా అందరికీ అందుబాటు ధరలతో ప్లాటినం సిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్లాటినం సిటీ లేఔట్‌లో ప్లాట్ బుక్ చేసుకున్న కస్టమర్లకు అర కిలో వెండి లేదా ఎనిమిది గ్రాముల గోల్డ్‌ను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ బుద్ధ భగవాన్ ప్లాటినం సిటీకి దక్షిణం వైపున బాంబే రోడ్డు.. పడమర దగదర్తి రోడ్డు.. తూర్పున రేపాల మీదుగా లేదా బాంబే రోడ్డుకు వెళ్లేందుకు రోడ్ల సదుపాయం ఉందన్నారు. అదేవిధంగా బుద్ధ భగవాన్ ప్లాటినం సిటీ లేఅవుట్ అతి త్వరలో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జొన్నవాడ కామాక్షితాయి ఆలయం, నరసింహకొండ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉన్నాయని తెలిపారు. త్వరలో దగదర్తిలో ఎయిర్‌పోర్టు, అనేక చిన్న తరహా పరిశ్రమలు రాబోతున్నాయని తెలిపారు. ప్లాటినం సిటీలో ప్లాటు కొన్నవారికి పిల్లలకు పాఠశాల పార్కు, 100 శాతం వాస్తుకనుగుణంగా రోడ్డు ఇరువైపులా చెట్లతో కూడిన వాతావరణం, కాంపౌండ్‌తో కూడిన కమ్యూనిటీ వెంచర్‌గా అందించబోతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్లాట్ కొనుగోలు చేయాలనుకున్న వారికి లోను సదుపాయం కూడా ఉందన్నారు. ప్లాటినం సిటీ లే అవుట్‌లో 60 అడుగులలోనే వాటర్ పడుతుందన్నారు. ప్లాట్ కొనాలనుకునే కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని, ప్లాటినం కొంటే అతి త్వరలోనే మంచి రేటు మీ సొంతం అవుతుందన్నారు. అనంతరం సంస్థ సీఈవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఈరోజు లేఔట్‌లో ప్లాటుకొని 20 రోజులలో పూర్తిగా పేమెంట్ కట్టిన వారికి అర కిలో వెండి లేదా ఎనిమిది గ్రాముల గోల్డ్‌తో పాటు సంస్థ తమ సొంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. అంకణం ఖరీదు 79 వేలుగా, 77 వేలుగా నిర్ణయించామన్నారు. ఈ లే అవుట్‌కు చుట్టుపక్కల ఉన్న రియల్ ఎస్టేట్ పోల్చుకుంటే.. ఈ ప్లాటినం సిటీలో ప్లాటు చాలా తక్కువ ధరకు లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్లాట్ కొనాలనుకునేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మొదటి రోజు 6 ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి 8 గ్రాములు గోల్డ్ లెక్కన కస్టమర్లకు అందజేశారు. కార్యక్రమంలో అత్తిపల్లి శివకుమార్ రెడ్డి, రవి, దశరథరామిరెడ్డి, రాము, ప్రభాకర్, కౌన్సిలర్ అల్లాబక్షు, సంస్థ డైరెక్టర్లు జ్యోతి రెడ్డి, గీతారెడ్డి, లక్ష్మి, రజిత, రాజశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రావు, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు.. ఆందోళన పడవద్దు


- జిల్లా వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి
- నెల్లూరు జిల్లా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రానున్న రబీ సీజన్లో వ్యవసాయ శాఖకు, రైతులకు, ఎరువులు, పురుగు మందులు, విత్తనాల పంపిణీ డీలర్లు అవసరమైన మేరకు సహకారం అందించాలని నెల్లూరు జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణి పేర్కొన్నారు. నెల్లూరు నగరం లోని స్థానిక డిఆర్ ఉత్తమ హోటల్లో ఆదివారం ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన కాలం లో అటు రైతులకు, వ్యవసాయ అధికారులకు డీలర్లు అందించిన సేవలు అభినందనీయమ న్నారు. అదేవిధంగా రానున్న రబీ సీజన్లో వ్యవసా య శాఖకు, రైతులకు డీలర్లు తమ వంతు బాధ్యతగా సహకార అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే యూరియా కొరతపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు బాగుంటేనే పేర్లను కూడా బాగుంటారని ఈ అవసరతను గుర్తించి డీలర్లు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా నియమితులైన బండారి మాల్యాద్రి నాయుడు, కార్యదర్శి పోకూరి మాల్యాద్రి, కోశాధికారి కుదు ముల సంతోష్ రెడ్డిలతోపాటు కార్యవర్గ సభ్యుల ను అభినందించారు. రైతులు తమ సమస్యలను వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయడం లోనూ, డీలర్ల నుండి ఇటువంటి సమస్య ఎదు రైన తమ దృష్టికి తీసుకొచ్చేందుకు 83310 57217 రూల్ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులుగా, అధ్యక్షులు వజ్రాల వెంకటనాగిరెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్‌వీఏ రవికుమార్ లతోపాటు కార్యనిర్వాహక సభ్యులు టీవీ సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు బాగుం టేనే డీలర్లు బాగుంటారు అని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణి చెప్పిన మాటను ఏకీభవిస్తూ రైతుల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఎరువులు, పురుగు మందు లు, విత్తనాల డీలర్లు తమ వంతు సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. వ్యాపార పరంగా డీలర్లు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సహకా రం అందించాలని కోరారు. రైతులు కూడా తమ అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేసి వినియోగించాలని సూచించారు. అవసరం లేనప్పటికీ అత్యధిక మోతాదులో యూరియా కావాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపిక కాబడిన అసోసియేషన్ జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరులో వైసీపీ జెండాను

## రెపరెపలాడించాలి



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరిన్ని పోరాటాలు చేయాలని నిర్ణయించారు. గత ఒకటిన్నర సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సిటీ నియోజకవర్గంలో అత్యంత సమన్వయంతో పని చేశారని పర్వత రెడ్డి కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా పని చేయాలని ఆయన సూచించారు. కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. నెల్లూరు నగరంలో తెలుగుదేశం పార్టీకి పూర్తిస్థాయిలో బుద్ధి చెప్పేలా కార్పొరేటర్లను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు సంబంధించి ఆర్థిక వనరులపై కూడా చర్చ జరిగింది. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, నేతలు అబ్దుల్ మస్తాన్, పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి, సిద్దిక్, కొణిదుల సుధీర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్



(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం టీడీపీ కార్యకర్తలతో ఆయన సమీక్ష సమా వేశం నిర్వహించారు. టీడీపీకి కార్యకర్తలే ఒక బ్రాండ్ అని మంత్రి నారాయణ వెల్లడించారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించేవారే నాకు దగ్గర ఉంటారని మంత్రి వివరించారు. పనులు చేయడం ఎంత ముఖ్య మో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం అన్నారు. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే అని.. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలని మంత్రి నారాయణ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, నారాయణ విద్యాసం స్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్లు, ప్రెసిడెంట్లు, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరేం చెప్పినా సరే.. ఐ డోంట్ కేర్ !

(మొదటి పేజీ తరువాయి)

ఈ బార్ అండ్ రెస్టారెంట్ నిర్మిస్తున్న యజమానులు ఆ ప్లాన్‌ని డిస్‌ప్లే చేయడంపై ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ప్లాన్‌ని గేటు ముందు ఏర్పాటు చేయడంలో ఉన్న అంతర్యం ఏమిటి ? అధికారులకు రెస్టారెంట్ నిర్మించే యజమానుల మధ్య భారీగా నగదు చేతులు మారాయా.. లేకపోతే ఎక్సైజ్ అధికారులు వీరితో కుమ్మక్కై అధిక మొత్తంతో రాజీపడ్డారా.. అనేది ప్రజల్లో మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. బడి, గుడికి ఇంత దూరం ఉండాలని ప్రభుత్వ జీవో ఉన్నప్పటికీ.. ఇక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ బార్ అండ్ రెస్టారెంట్ నిర్మిస్తున్న వారికి తొత్తులుగా మారారా..! అని స్థానికులు విమర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ విషయంపై కావలి పట్టణంలో రోజురోజుకీ వ్యతిరేకత, ప్రతి కూడలిలో ఈ విషయం ఒక చర్చగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపించి, దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. లేనిపక్షంలో కావలిలో లా అండ్ ఆర్డర్ ప్రభావం ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మైపాడు రోడ్‌లోని చేపల మార్కెట్‌కు పూర్వ వైభవం



- చేపల మార్కెట్ ను పునః ప్రారంభించిన రాష్ట్ర మంత్రి నారాయణ
- తమ కల సాకారం చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వ్యాపారస్తులు
- మంత్రి పొంగూరు నారాయణకు ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు
- రూ.20లక్షలతో చేపల మార్కెట్లో అన్ని సౌకర్యాలు
- త్వరలో స్మార్ట్ స్ట్రీట్‌లో 120 షాపులు ప్రారంభోత్సవానికి సిద్ధం
- 9వ డివిజన్‌లో 19 ఎకరాల్లో దేశంలోనే బెస్ట్ మార్కెట్ ఏర్పాటు
- అప్పులు కడుతూనే అభివృద్ధి చేస్తున్నామన్న రాష్ట్ర మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మూడవ డివిజన్ వేణుగోపాల్ నగర్, మైపాడు రోడ్డులో 20 లక్షలతో ఆధునీకరించిన చేపల మార్కెట్ ను రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం పునః ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి స్థానిక టిడిపి నేతలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. తమ కల సాకారం చేసిన మంత్రికి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాసేపు వ్యాపారులతో మంత్రి నారాయణ ముచ్చటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక



పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. మార్కెట్ లలో పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదన్నారు. గతంలో ఎవరూ పట్టించుకోలేదని తమ దృష్టికి వ్యాపారులు తీసుకొచ్చారన్నారు. వారి ఇబ్బందులు చూసి చేపల మార్కెట్ కు రూ.20 లక్షలు వెచ్చించి అన్ని సౌకర్యాలతో ఆధునీకరించామన్నారు. దీంతో వ్యాపారుల ఆనందానికి అవధుల్లేవని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సేవ చేస్తేనే ప్రజలే గుర్తిస్తారని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ లో 120 షాపులు కూడా సిద్ధం అయ్యాయన్నారు. త్వరలోనే సీఎం వర్చువల్‌గా ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. 9వ డివిజన్‌లో 19 ఎకరాల్లో దేశంలోకి బెస్ట్ మార్కెట్ నూ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. అప్పులు కడుతూనే అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు వస్తున్నాయన్నారు. నిన్న ఒక్కరోజే 2,90,000 మంది ఆటో డ్రైవర్లకు రూ.15వేల చొప్పున అకౌంట్స్‌లో జమ చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అనంతరం నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ వద్ద జరుగుతున్న పనులను మంత్రి నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 3వ డివిజన్ మాజీ అధ్యక్షుడు శివాలయం చైర్మన్ కోవి రావణయ్య, అధ్యక్షురాలు కోమరి విజయమ్మ, వైస్ ప్రెసిడెంట్ కాకర్ల గోవర్ధన్, యూనిట్ ఇంచార్జెస్ శ్రీ లక్ష్మి, కృష్ణ, తులసి, వాసు బూత్ కన్వీనర్స్ బుజ్జయ్య, చెన్నయ్య, శోభ, నాగలక్ష్మి, కవిత, సుదీర్, వెంకటరమణయ్య, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మెదడు, వెన్నుపూస, నరాల వ్యాధిపై అవగాహన ఉండాలి



**చిన్నపిల్లల మెదడు, నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.మహేష్**

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మెదడు, వెన్నుపూస, నరాల వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెన్నై కంచి కామకోటి చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్ చిన్నపిల్లల మెదడు, నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.మహేష్ అన్నారు. ఆదివారం, పొగతోటలోని రిచ్ హాస్పిటల్ సమావేశ మందిరం నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో వరల్డ్ ప్రపంచ మెనంజైటీస్ అవగాహన దినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎన్. మహేష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన జరుపుకుంటారని, అయితే 2022లో ఈతేదీని అక్టోబర్ 5కు మార్చారని అన్నారు. మెదడు, వెన్నుపాము చుట్టూఉన్న రక్షిత పొరలు ఎర్రబడినవాపునే మెనంజైటీస్ వ్యాధి అంటారని, దీని గురించి అవగాహన పెంచడానికి ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. 1805లో జెనీవాలో 'గ్యాస్ పోర్డు వియుస్సీ' ఆండ్రీమాథే, మసాచుసెట్స్ లోని ఎలీసానార్త్‌తో కలిసి మెనంజైటీస్‌ను మొదటి సారిగా నివేదించారు. 1840లో ఆఫ్రికాలో మెనంజైటీస్ యొక్క మొదటి వ్యాప్తి వలన పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం జరిగింది. 1887లో ఆస్ట్రియన్ బాక్టీరియాలజిస్ట్ అంటోన్ వైక్సల్ బామ్ మెనింగోకాకల్ బాక్టీరియాను వర్ణించారు. ఆ తర్వాత మెనంజైటీస్ కోసం సెరెబ్రోస్పానియల్ ఫ్లూయిడ్ స్టడీ (సీఎస్ఎఫ్) ప్రొఫైల్స్ పరిచయం జరిగిందన్నారు. మెనంజస్ అనేవి మెదడును వెన్నుపామును కప్పి ఉంచిన కణజాలపొరలు. ఈ కణజాలపొరలు మెదడు, వెన్నుముక రక్షణకు భాధ్యత వహిస్తాయి. ఈ పొరలు, చుట్టుపక్కల ద్రవం యొక్క సంక్రమణ పుర్రెలో మంట, వాపుకు కారణమవుతుంది. ఈ రుగ్మతను సకాలంలో రోగనిర్ధారణ చేసి చికిత్స చేయలేదంటే అది ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉంది. స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, నెసీరియా మింగ్గైటెడ్స్ వంటి బాక్టీరియా వల్ల గాని, ఇన్ఫ్లుయెంజా వైరస్, తట్టు వైరస్, హెచ్ఐవీ, ఎకో వైరస్ వంటి వైరస్‌ల వల్లగాని, కాండిడా అల్బికాన్స్, క్రిప్టోకాకస్, న్యుఫార్మన్స్ మరియు హిస్టోప్లాస్మా వంటి ఫంగస్‌ల వల్ల మెనంజైటీస్ వచ్చే అవకాశం ఉంది. దీని వలన తలనొప్పి, జ్వరం, మెడ బిగుసుకుపోవడం, చర్మంపై దద్దుర్లు, జ్ఞాపకశక్తి తగ్గడం, ఒక్కొక్కసారి ఫిట్స్ రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ లక్షణాలతో ఎవరైనా మీవద్దకు వస్తే ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్‌గా ప్రథమ చికిత్స అందించి సంబంధిత వైద్య నిపుణుల వద్దకు సిఫారసు చేయాలని అన్నారు. మెనంజైటీస్ రుగ్మతకు ప్రారంభ దశలోనే రోగనిర్ధారణ చేసి చికిత్స అందించ గల్గితే మెదడుకు కలిగే నష్టాన్ని, సంభవించగల మరణాన్ని నిరోధించవచ్చునని తెలిపారు. అనంతరం పీ.హెచ్.పీ నాయకులు డాక్టర్ ఎన్.మహేష్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిచ్ హాస్పిటల్ ప్రధాన చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి.రవికుమార్, రిచ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ వి.భాస్కర్, డాక్టర్ మరియం ఆయేషా, జిల్లా పిహెచ్‌పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాస్, ఎం.శ్రీధర్‌రావు, బి.శంకర్రావు, కె.రామరాగవయ్య, యు.మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.


# వైకల్యం శరీరానికి మాత్రమే సంకల్పానికి కాదు

- డీఆర్ఓ విజయ్ కుమార్
- బధిరుల, అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ బధిరుల, అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవాన్ని నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. వైకల్యం శరీరానికి మాత్రమేనని సంకల్పానికి కాదన్నారు. వైకల్యము కలిగి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని తమ జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మనోధైర్యంతో ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చన్నారు. ఎంతోమంది విభిన్న ప్రతిభావంతులు తమ వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లాలో బదిరుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు వందమంది మూగ, చెవిటి విద్యార్థులకు, టీచర్లకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్, జిల్లా బదిరుల సంక్షేమ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడిగా.. అంబటి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా అంబటి ఈశ్వర్‌రెడ్డి ఎంపిక య్యారు. ఆదివారం నెల్లూరు జిల్లా బీజేపీ కార్యా లయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిఫారెడ్డి వంశీధర్‌రెడ్డి అధికారికంగా నిమకంపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గంలో వింజమూరు మండలం బీజేపీకి మొదటి నుండి గట్టిగా పట్టున్న మండలం. కావున ఈ మండలా న్ని నూతన కార్యవర్గంలో మండల అధ్యక్షుడిగా ఈశ్వర్ రెడ్డికి ఇవ్వడం ఎంతో సంతోషమన్నారు. ఈశ్వర్‌రెడ్డి గతంలో ఏబీవీపీ బీజేవైఎం బిజెపిలో పనిచేసిన అనుభవంతో మండలంలో బీజేపీని బలోపేతం చేస్తాడని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అంబటి ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. నన్ను ఈ పదవికి నియమించిన బీజేపీ జిల్లా అధ్యక్షు వంశీధర్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి వివరించి తద్వారా పార్టీ బలో పేతానికి నా వంతు కృషి చేస్తానన్నారు. ఎన్డీఏ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్తానన్నారు. వింజమూరు మండలంలో బీజేపీ పార్టీని ఒక బలమైన శక్తిగా తయారు చేసేందుకు కృషి చేస్తానన్నారు ప్రజల సమస్యలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, అధికారుల దృష్టి తీసుకొని వెళ్లి ఆ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మద్దూరి నాగేశ్వర్‌రెడ్డి, గని, రమణయ్య, నాయకులు దాసరి ప్రసాద్, డి.నారాయణరెడ్డి, లెక్కమలేని రాజేష్ నాయుడు, మల్లం కొండారెడ్డి, మన్నేటి శ్రీనివాసరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, ఎల్.రాజ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యపరిరక్షణ లక్ష్యం - అందుబాటులో వైద్యం ఆశయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజారోగ్యపరిరక్షణ లక్ష్యంగా, ప్రజలకు అందుబాటులో వైద్యం ఉండాలన్న ఆశయంగా ఆము ఆత్మకూరులో తరచూ వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని జనవిజ్ఞానవేదిన జిల్లా నాయకులు, నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల వైద్యులు డాక్టర్ ఎంవి రమణయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులోని శ్రీ షిరిడిసాయిరామ్ కాలేజిలో మండల జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించగా డాక్టర్ ఎంవి రమణయ్య షుగర్, బిపి, గుండె సంబంధిత వ్యాధులకు వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ సుజన, డాక్టర్ బాలకృష్ణలు కూడా వైద్యపరిక్షలు నిర్వహిం చారు. రెండునెలలకు సరిపడా మందులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంవి రమణయ్య ప్రసంగిస్తూ ఆరోగ్యపరంగా పాటించాల్సిన జాగ్రత్తలను గురించి ప్రజలకు వివరించారు. వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన వైద్యపరిక్షలు, చికిత్సలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కేసీ కృష్ణయ్య, జెవివి నాయకులు ఒంటేరు మల్లికార్జున యాదవ్, సీనియర్ నాయకులు హరికృష్ణ, మురళీకృష్ణ, సాధిక్‌హుస్సేన్, డాక్టర్ కెఎన్ రాజు, సంధాని, కోలా నాగేంద్ర, రమేష్‌బాబు, కృష్ణమోహన్, నజీర్, వేము పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజానికి సందేశాత్మక రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకిమహర్షి అని నెల్లూరు జిల్లా వాల్మీకిబోయ సంఘ అధ్యక్షుడు, జిల్లా బోయసాధికారసమితి కన్వీనర్ నల్ల బోతుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వాల్మీకి జయంతిని ప్రతిఏటాలాగానే ఈదపాకూడా ఈనెల 7వతేదీ మంగళ వారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన భవనంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి నాడు రాష్ట్రపండుగగా వాల్మీకిజయంతిని జరుపుకుంటున్నామని ఆయన పేర్కొంటూ జిల్లా నలుమూలలనుండి రాజకీయప్రముఖులు, ప్రతినిధులు, అన్నికుల సంఘాల ప్రతినిధులు, వాల్మీకిబంధువులు అధికంగా తరలిరా వాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. వాల్మీకిమహర్ధిస రామాయణాన్ని 23వేల శ్లోకాలతో 7ఖండాలతో రచించారని ఆయన వివరించారు. మానవజీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం అని, అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అను బంధం, బార్యాభర్తల సంబంధం, గురుభక్తి, శిష్యానురక్తి, స్నేహఫలం, ధర్మబలం, వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం తదితరాలుగా జీవిత పార్శ్వాలెన్నింటినో ఈ రామాయణ రచనలో చూపించారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రపంచసాహిత్యంలోనే ఆదికావ్యం రామా యణమన్నారు. వాల్మీకిమహర్షి రామాయణాన్ని రచించి ఆదికవిగా కీర్తిపొందారన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లో జరుగనున్న వాల్మీకిమహర్షి జయంతి వేడుకలకు అన్నికులాల సంఘాల నాయకులు, వాల్మీకిబోయసంక్షేమసంఘ నాయకులుఅందరూ తరలిరావాలని, జయప్రదం చేయాలని వెంకటేశ్వర్లు, వాల్మీకిబోయ సంక్షేమసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, శివరామయ్య, ప్రధానకార్యదర్శి బీసీ కోటయ్య ఎన్.వెంకట్రావు, జిల్లా కమిటీ సభ్యులు, వెంకటసుబ్బయ్య తదితరులు కోరారు.

# కార్యదర్శి పై సస్పెన్షన్ వేటు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని 25/3 సమతా నగర్ వార్డు సచివాలయం వార్డ్ ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ ఎస్కే నాయబ్ విధుల పట్ల నిర్లక్ష వైఖరి కనపరచినందున అతన్ని నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యదర్శి నాయబ్ తన పరిధిలో ఉన్న వార్డు సచివాలయం లాగిన్ ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి ప్రభుత్వ సర్వీసును దుర్వినియోగం చేసి ఉన్నారని అందిన ఫిర్యాదుపై కమిషనర్ నందన్, వార్డు ఎడ్యుకేషన్ కార్యదర్శి నాయబ్‌ను సస్పెండ్ చేయడం జరిగింది.

# ఉత్తమ ఉపాధ్యాయిని..

**▸ రచయితగా 250 కవితలు ▸ పటిమగల నాయకురాలు ▸ మొన్న కలంఛాంపియన్, నిన్న కలంభూషణ్ ▸ నేడు కలం విభూషణ్ ▸ నాగేశ్వరమ్మకు అభినందనలమయం**




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయినిగా అత్యంత చిత్తశుద్ధితో బోధనలు గావిస్తూ ప్రభుత్వం నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పార్ల పల్లి నాగేశ్వరమ్మ కాట్వా నాయకురాలుగా పోరాట పటిమతో గళం విప్పుతూ విశేష గుర్తింపు పొందుతుండగా రచయితగా రాణిస్తూ తన ప్రతిభతో అనేక పురస్కారాలు పొందడంతో పాటు ఆమె ప్రతిభా, నైపుణ్యాలతో అంతర్జాతీయస్థాయిలో కొంతకాలం క్రితం కలం ఛాంపియన్‌గా ఎంపికై అరుదైన పురస్కారాన్ని, కలంభూషణ్ బిరు దుతో సత్కార పుర స్కారం పొందగా వివిద వర్గాల వారు అభి నందనల పరంపర సాగిసున్న నేపద్యంలో తాజాగా ఆమె ఖమ్మం జిల్లా నేలకొండ పల్లికి చెందిన రామదాసు సాహితీ కళా సంస్థ ద్వారా శతకవిభూషణ, కలం స్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ ద్వారా కలంవి భూషణ అవార్డు కైవసం చేసుకున్నారు. మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన రిటైర్డ్ టీచర్ పార్ల పల్లి సుబ్బరాయుడు, రత్న మ్మల కుమార్తె కోలా శ్రీహరిరావు సతీమణి నాగేశ్వరమ్మ నెల్లూరులోని కార్పోరేషన్ స్కూల్లో ఉపా ధ్యాయినిగా పనిచేస్తుంది. ఆమె ఉపాధ్యాయవృత్తిలో కొనసాగుతూ తీరికవేళల్లో అనేకానేక రచనలు చేస్తూ పలు సంస్థల నుండి ప్రశంశాపురస్కారాలు అందుకుంటూ ఆకాశవాణి రేడియో ద్వారా కూడా ఆమె కవితలు జనాలకు విన్పించారు. అనేక పత్రికల్లో ఆమె ప్రావీణ్యతారచనలను ప్రచురించారు. హైదరాబాదు కేంద్రంగా 'కలంస్నేహం' అనే ఒక సంగీత, సాహిత్య సామాజికసేవా సంస్థ అంతర్జాతీయస్థాయిలో అనునిత్యం సాహితీవేత్తలను, సంగీత కళాకారులను ప్రోత్సహిస్తుంటారు. ఈ కలంస్నేహం సంస్థకు అనుబంధంగా కథాస్నేహం, స్వరస్నేహం, చిత్రస్నేహం, నాట్యస్నేహంలను సంస్థ అధ్యక్షుడు, సంగీత దర్శకుడు శ్రీమాన్‌గోపాల్‌ఆచార్య నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అలంకారాలు, విపంచికలు, ప్రయాగ, మరోచరిత్ర, వేకువతార, శిశిరాలు తదితర అంశాలతో ప్రతి ఉదయం కవితా అంశం ఇచ్చి కవిత్వం రాసిన వారికి సాయంత్రానికి సమూహంలో ఫలితాలు వెల్లడి చేస్తుంటారు. ఈ సమూహంలో పార్లపల్లి నాగేశ్వరమ్మ అనతి కాలంలోనే 50రచనలు చేసి అద్వితీయ ప్రతిభ కనబరిచారు. దాంతో ఆమెను కలం ఛాంపియన్‌గా ఎంపికచేసి బిరుదుప్రదానం చేసిన శ్రీమాన్ గోపాలాచార్య ఆన్‌లైన్‌లో ప్రశంశాపత్రం అందజేయగా తాజాగా ఆమె 100కవితలు రచించి కలంభూషణ్ పురస్కారం పొందారు. ఆమె పలుదపాలు ఈసంస్థ ద్వారా బెస్ట్‌వన్‌ఆఫ్‌దివీక్‌గా ఎంపిక చేసి పురస్కారాలు అందజేస్తుం దేవారు. కలంఛాంపియన్, కలంభూషణ్ బిరుదులు పొందిన నాగేశ్వరమ్మ ఖమ్మం జిల్లా నేతకొండపల్లికి చెందిన రామదాసు సాహితీకళాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దూత రామకోటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు దూత రామలక్ష్మిలు నాగేశ్వరమ్మకు శతకవి భూషణ అవార్డు బహూకరించగా కలం స్నేహం సంగీత సాహిత్య సామాజికసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీమాన్ గోపాలాచార్య కలంవిభూషణ అవార్డును బహూకరించారు. సాహిత్యాభిలాషతో తాను రచనలు చేస్తుండగా తనను ప్రోత్స హిస్తున్న సంస్థ ప్రతినిధులు తాను మరింతగా రచనలు చేసేందుకు సమాయత్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తనకు కలంవిభూషణ్ బిరుదు రావడం అత్యంత సంతోష దాయకంగా ఉందని నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ బిరుదుపొందిన, ఏపికాట్వా జిల్లా ఉపాధ్యక్షురాలుగా కూడా అత్యంత చురుగ్గా ఉంటున్న నాగేశ్వరమ్మకు ఈ బిరుదులు రావడం పట్ల ఆమె సోదరులైన ఉపాధ్యాయులు పార్లపల్లి హజరత్తయ్య (రిటైర్డ్), పార్లపల్లి నాగరాజారావు, పార్లపల్లి సుధాకర్‌రావు, కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, ఏపిడియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, శ్రీరామానాట్య మండలి అధ్యక్షుడు, ఎల్ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్ సోమా వెంకటసుబ్బయ్య, పలువురు సహచర ఉపాధ్యాయులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు, కాట్వా ప్రతినిధులు బంధుమిత్రలు, అభిమానులు అభినందనలతో ప్రశంశల ఝల్లులు కురిపించారు. ఆమె ప్రజ్ఞ, విధులపట్ల చిత్తశుద్ధి, నాయకత్వపటిమ, భర్త, కుటుంబసభ్యులు, బంధుమిత్రల ప్రోత్సాహంతో మరింతగా భవిష్యత్తులో ప్రోత్సాహకాలు, పురస్కారాలు, బిరుదులు పొందాలని వారంతా ఆకాంక్షించారు.



# చేనేత పరిరక్షణ కోసం అధ్యయన యాత్ర



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** చేనేత పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత అధ్యయన యాత్ర నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఆదివారం నెల్లూరురూరల్ మండలంలోని ములుమూడి, సౌత్ మోపూరు, పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామం మీదుగా ఈ యాత్ర కొనసాగింది. ఈ అధ్యయన యాత్రలో భాగంగా చేనేతలు పడుతున్న కష్టాల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన చర్యలు, సలహాలు, సూచనలను చేనేత కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. చేనేతలకు గత పదేళ్లుగా రూ.127.85కోట్ల బకాయిలు ప్రభుత్వం నుండి రావాల్సి ఉందన్నారు. ఈ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోవు బడ్జెట్లలో చేనేతల కోసం 2వేల కోట్లు కేటాయించాలని చేనేత కార్మికులు, చేనేత నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. చేనేత సహకార సంఘాలకు వెంటనే పాలకవర్గాలను నియమించాలని కోరారు. ఆర్టికల్ 43 ప్రకారం చేనేతపై విధించిన జీఎస్టీని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజల హరి, చేనేత నాయకులు ఆకురాతి లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల, కష్టజీవుల శ్రమను

# కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీఐటీయు నెల్లూరు రూరల్ మండలం మహాసభ ఆదివారం నాడు నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెంలో గాజుల శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సతీష్, సీఐటీయు నాయకులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు కష్టజీవుల కార్మికుల యొక్క శ్రమను కార్పొరేట్లకు తోచిపెడుతుండడం వల్లే దేశంలో అసమానతలు పెరుగుతున్నాయని దీనిలో భాగంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎల్ఐసి, రైల్వే, బ్యాంకులు, విశాఖ ఉక్కు లాంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్లకు దోచి పెడుతుంటే, మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో 8 గంటల పని విధానాన్ని ఎత్తివేసి 10 గంటల నుంచి 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం దుర్మార్గమని ఇది కార్మికుల కష్టజీవుల శ్రమను కార్పొరేట్లకు దోచి పెట్టి అసమానతలు పెంచడమే నని అన్నారు. సిఐటియు అసంఘటిత రంగ కార్మికుల, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతుందని దీనికోసం ఈనెల 11, 12వ తేదీలలో తోటపల్లి గూడూరు మండలం నరుకూరులో జరుగుతున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మహాసభ అనంతరం 11 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా గుంటి నాగరాజు పాదర్తి నారాయణ ఎన్నికైనారు. కమిటీ సభ్యులుగా పార ప్రగతి, సతీష్, సుబ్రహ్మణ్యం, పాదర్తి మధు, ఎస్ ఏడుకొండలు డక్కా సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు సీనియర్ నాయకులు ఈఎస్ బాబు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు అంగన్వాడి నాయకులు పాదర్తి. నాగభూషణమ్మ, శ్రీదేవమ్మ అనసూయమ్మ, ఐఎంఎల్ డిపో నాయకులు యెగ్గోలు. భాస్కర్, కూకటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కుటమి ప్రభుత్వం

### 8గంటల పనిని 10 గంటల పని పెంచడం దుర్మార్గం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో సీఐటీయు సైదాపురం మండల కమిటీ సమావేశం ఎమ్మెస్ కాలనీ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, పి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా కార్మిక వర్గాన్ని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలియజేశారు. మొన్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులు కడుపు కొట్టే విధంగా ఎనిమిది గంటల విధానాని 10 గంటల పనికి పెంచే జీవోని పాస్ చేయడం కార్మికులకు కడుపు కొట్టే విధంగా ఉందని తెలియజేశారు. అంగన్వాడి, ఆశ, వర్కర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు అందించాలని సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. అలాగే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులేట్ చేసి పెర్మనెంట్ చేయాలని తెలియజేశారు. సీఐటీయు సైదాపురం మండల కమిటీ 12తో ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా భవాని, కో కన్వీనర్‌గా సంక్రాంతి, ట్రెజరీగా లక్ష్మీ ప్రసన్న కమిటీ సభ్యులుగా జయసుధ, సుజాతమ్మ, హరిత, శ్రీనివాస్, రత్నగిరి, ఎస్కే మస్తాన్, వెంకటేశ్వర్లు, మమత, ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ప్రమీలమ్మ, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### 2007 వయో వృద్ధులు రక్షణ

# చట్టంపై అవగహన పెంచుకోవాలి

▶ **లోక్‌సత్తా నేత మాలకొండ రెడ్డి**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో వాయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజక భాద్యత అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటి సభ్యులు ఎం.మాలకొండరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయో వృద్ధులును గౌరవించి వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కొరకు 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకుని రావడం జరిగిందన్నారు. వృద్ధులును నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా ఐదు వేలు రూపాయలు జరిమానా విదిస్తారని తెలిపారు. నిరాదరణకు గురి ఐన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు. బిడ్డలు తల్లిదండ్రులును వృద్ధులను గౌరవించి ఆదరించాలని కోరారు. కుటుంబ వ్యవస్థను కాపాడుకొని వృద్ధులకు తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో రక్షణగా ఉండాల్సిన సమాజాన్ని నిర్మించుకోవడానికి పౌరులు పౌర సమాజం నిరంతరం కృషి చేయాలని కోరారు.

# జాబ్ కార్డు దారులు ఈకేవైసీ చేయించాలి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మరింత పారదర్శకత చేకూర్చేందుకు ఆధార్ అనుసంధానిత బయోమెట్రిక్ విధానంలో ఉపాధి శ్రామికుల హాజరును నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా మొదటగా మండలంలోని జాబ్ కార్డ్ కలిగిన అందరూ సభ్యుల ఈకేవైసీ తీసుకోవడం జరుగుచున్నదని ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని జాబ్ కార్డు కలిగిన సభ్యుల అందరి ఈకేవైసీ పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో పని ప్రదేశంలో ఉపాధి శ్రామికుల హాజరును ఆధార్ అనుసంధానిత బయోమెట్రిక్ విధానంలో తీసుకోవడం జరుగుతుంది. దీని ద్వారా ఒక జాబ్ కార్డుపై ఇతరులు పనిచేయడం, గ్రామాలలో లేని వారికి హాజరు వేయడం వంటి అవకతవకలు లేకుండా నివారించడానికి వీలు కలుగుతుందనీ తద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మరింత పారదర్శకత చేకూరనుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వింజమూరు మండలంలో 8290 ఆక్టివ్ జాబ్ కార్డుల నందు 12402 మంది యాక్టివ్ వర్కర్లు ఉన్నారు. వీరందరి నుండి ఉపాధి హామీ సిబ్బంది ప్రస్తుతం ఈకేవైసీ సేకరించారు. ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలో ఏపీఓ, ఎంపీడీవో పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు.

# వర్ధంతి సందర్భంగా రక్తదానం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, దివంగత ప్రజాసంఘాల నాయకుడు అన్నం సుబ్బారావు 13వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సుబ్బారావు కుటుంబ సభ్యులు రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నవరం వెంకట హనుమకుమార్ 68వ సారి, బండారు వెంకటకృష్ణారెడ్డి 11వసారి, అన్నం కిరణ్ 20వ సారి రక్తదానం చేశారు.

# ఉపాధ్యాయులను ప్రోత్సహించడం సమాజానికి ఆవశ్యకం : డాక్టర్ పోకలరవి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు సమాజంలో అన్ని వర్గాల వారికి అందలపీఠం అందించే గురుతరబాధ్యుత కలిగిన వారని, వారిని సన్మానించడం, అభినందించడం, ప్రోత్సహించడం సమాజానికి అత్యంతావశ్యకం, ప్రయోజనకరమని నెల్లూరు డెల్టా హాస్పిటల్ మేనేజింగ్‌డైరెక్టర్, ప్రముఖ పల్మనాలజిస్ట్, బలిజసేవా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పోకల రవి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం డెల్టా హాస్పిటల్ ప్రాంగణంలో బిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న డాక్టర్ రవి ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు తమ మేధాసంపత్తితో ఎందరెందరో విద్యార్థులకు బోధనగావించి వారు భావిభారతపౌరులుగా తయారయ్యేలా, ఉజ్వల భవిష్యత్తు పొందేలా అవిరళ కృషి సాగిస్తుంటారన్నారు. అలాంటి సమాజంలో గురువర్యులుగా ఉన్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వం గుర్తించడం, అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులను బిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలియజేయడం సత్సంప్రదాయమని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి అందించే సేవలు వర్ణనాతీతమని డాక్టర్ రవి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయఅవార్డుగ్రహీత బురాన్‌పూర్ ఉపాధ్యాయుడు జమ్మల నర్సింహయ్య, గూడూరు డిఆర్‌డబ్ల్యు కాలేజి ప్రిన్సిపాల్ రావు సురేష్, కట్టుబడిపాళెం హైస్కూల్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు లక్ష్మిశెట్టి మల్లికార్జునరావు, నందిపాడు కెజిబివి ప్రిన్సిపాల్ ముద్దం అంజనీదేవి, మనుబోలు హైస్కూల్ రిటైర్డ్ ఉపాధ్యాయిని పిండి ప్రమీలారాణిలను డాక్టర్ రవి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏపికాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు ప్రసంగిస్తూ తమ బిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో తమసంఘీయులైన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అత్యంత సంతోషదాయకమని పేర్కొంటూ ఆ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. బిఎస్‌ఎఫ్ కావలి కార్యవర్గసభ్యులు పాపిశెట్టి జానకిరామ్, సర్వేపల్లి జనసేన సమన్వయకర్త బిఎస్‌ఎఫ్ సభ్యులు బెల్లపు వెంకటసుధామాధవ్, ఏపికాట్వా జిల్లా ఉపాధ్యక్షుడు సంచుల వెంకటేశ్వర్లు, కాట్వా సభ్యులు, బీఎస్‌ఎఫ్ ప్రతినిధి పగడాల శివకుమార్, కాట్వా నెల్లూరు రూరల్ ప్రధాన కార్యదర్శి నీలి హరికృష్ణ, కాట్వా సభ్యులు నరశింహమూర్తి, నెల్లూరు ఎంయివో చెంజి హరిబాబు, కాట్వా జిల్లా గౌరవాధ్యక్షుడు వడ్ల విష్ణు మోహన్, కాట్వా సర్వేపల్లి అధ్యక్షుడు మొరిమిశెట్టి శివశంకర్, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, కాట్వా సర్వేపల్లి ప్రధానకార్యదర్శి చెరుకూరి హరికృష్ణ, ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షుడు దోర్నాల రామ్మోహన్, కావలికి చెందిన పీడీ వెంకటసుబ్బయ్య, కాట్వా ఉపాధ్యాయిని శైలజ తదితరులు ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను తమ ప్రసంగాల్లో కొనియాడారు. సన్మానగ్రహీతలు ప్రసంగిస్తూ తమను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సన్మానించి ప్రోత్సహించడం అత్యంత సంతోషదాయమని, కృతజ్ఞతలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ కాట్వా, బిఎస్‌ఎఫ్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో మహాధర్నాకు విరివిగా తరలిరావాలి

## ఫ్యాప్టోనేతలచే ధర్నా పోస్టర్లు ఆవిష్కరణ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో కూటమినేతలు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయనందున ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆందోళనలకు, ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా ఈనెల 7వతేదీన విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహించ తలపెట్టారు. అందులోభాగంగా ధర్నా వాల్‌పోస్టర్లను ఆత్మకూరులో ఫ్యాప్టో జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లంపాటి సురేంద్రరెడ్డి, సోమవరపు భాస్కర్‌రెడ్డి, ఎం.గంగాధర్ తదితరులు ప్రసంగించారు. ఉపాధ్యాయులకు బోధనేతరపనులు నుండి విముక్తి కల్పించాలని, 12వ పిఆర్‌సి నియమించి 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉమ్మడి సర్వీస్‌రూల్స్ సాధన, పెండింగ్ బకాయిలు చెల్లింపు తదితర డిమాండ్ల సాధనకోసం ఈనెల 7వతేదీన వియవాడలోని ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించతలపెట్టామని, రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఉపాధ్యాయులు హాజరవుతారని, ఆత్మకూరు ప్రాంతం నుండి కూడా అందరూ విరివిగా తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని అల్లంపాటి సురేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కానీ ఈ ప్రభుత్వం ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని సోమవరపు భాస్కరరెడ్డి పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వేలకోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎం.గంగాధర్ మాట్లాడుతూ.. బదిలీ పొంది రిలీవ్‌కాని వారిని వెంటనే రిలీవ్‌చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని గత ఎన్నికల సమయంలో కూటమినేతలు హామీలివ్వగా అందరం ఎంతగానో ఆశపడ్డామని, తీరా చూస్తే ఒక్క సమస్యకూడా పరిష్కారం కానందున తీవ్ర ఆవేదనతో ఉన్నామని వారంతా పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాపూప్ట బాధ్యులు బి.శివప్రసాద్, ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి, జె.కొండయ్య, వి.మల్లికార్జున, ఆర్.రామసుబ్బారెడ్డి, హెచ్.హరికృష్ణ, కె.పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లురెడ్డి, ఎస్.కె.కరీమ్ మొహిద్దీన్, కె.సుధాకర్, వై.రమణారెడ్డి, ఐ.చంద్రమోహన్‌రెడ్డి, మోహన్‌రావు, సి.హెచ్.శివకుమార్, ఇస్మాయిల్, ఎస్.శివరామిరెడ్డి, ఎస్.కె.సంధాని, షరీఫ్, మహబూబ్‌బాషా, పలువురు వివిద ఉపాధ్యాయసంఘాల ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలు శిరోధార్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్‌కల్యాణ్ ఆదేశాలు తమకు శిరోధార్యమని, ఆయన ఆయన ఆశయాలే తాము ఊపిరిగా భావిస్తామని, జనసేన పార్టీ పటిష్టతకు, బలోపేతానికి అత్యంత పట్టుదలగా పనిచేయడమే పరమావధిగా సంకల్పంగా భావిస్తామని వరికుంటపాడు మండల జనసేన అధ్యక్షుడు రసూల్‌పఠాన్ వెల్లడించారు. ఆదివారం వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో రసూల్ ప్రసంగించారు. జనసేన సిద్ధాంతాలను, జనసేన ఆశయాలను ముమ్మరంగా మండలంలోని గ్రామగ్రామాన, వాడవాడలా ప్రజల్లోకి తీసుకెళతామని, కూటమి ప్రభుత్వభాగస్వామిగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని, అన్నివర్గాల వారిని పార్టీపట్ల ఆకర్షితులను గావిస్తామని రసూల్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావంనాటినుండి తాము వరికుంటపాడు మండలంలో పార్టీని పరిరక్షించుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ కొనసాగుతున్నామని, తమ కార్యకర్తలకు అండగా ఉంటున్నామని, గ్రామీణ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికిగాను సంబంధిత అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళుతున్నామని రసూల్ పేర్కొన్నారు.

### కార్యకర్తలకు అండ.. అభివృద్ధి అజెండా : ప్రభాకర్‌రావు

జనసేన కార్యకర్తలకు అండగా ఉంటూ గ్రామీణాభివృద్ధి అజెండాగా భావిస్తూ కొనసాగుతున్నామని మండల జనసేన ఉపాధ్యక్షుడు యాదగిరి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీకష్టకాలంనుండి నేటికీ పార్టీలో కొనసాగుతున్న కార్యకర్తలకు తాము అండగా ఉంటున్నామని, తాజాగా తమఅధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పార్టీపటిష్టత గురించి ఇచ్చిన ఆదేశాలను తుచతప్పక పాటిస్తామని, తమ కమిటీ ప్రతినిధులందరం సమిష్టిగా మండలంలో జనసేన పటిష్టానికి, బలోపేతానికి మరింత రెట్టింపు ఉత్సాహం, పట్టుదలగా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. జనసేన అధినేత నిరంతరం పేదరికనిర్మూలన, పారదర్శకపాలన, అన్ని



ప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా ఉంటారని, అదే బాటలో నేడు అధికారంలో ఉంటూ ప్రత్యేకశ్రద్ధతో లక్ష్యసాధనకు కృషి చేస్తున్నారని, అదే స్ఫూర్తితో తామంతా మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు, సాధిస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి పార్టీపట్ల ఆకర్షితులను చేసి జనసేన జెండాను మరింతగా మండలంలో రెపరెపలాడిస్తామని ప్రబాకర్‌రావు వెల్లడించారు.

ఈ ఆత్మీయసమావేశంలో వరికుంటపాడు ప్రాధమిక వ్యవసాయ సహకారపరపతిసంఘం డైరెక్టర్ ఇంజనీర్ వెంకట్, మండల పార్టీ నాయకుడు వల్లంశెట్టి సభాపతి, జనసైనికులు కాకుమాని వెంకట్, నిఖిల్, విక్రమ్, రాజేంద్ర, రవి, సోను, బాలచంద్ర, వివిద గ్రామాలనుండి వచ్చేసిన జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ వల్ల నాకు ప్రాణ హాని ఉంది : బాధితుడు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో నక్కిన బోయిన వెంకటేశ్వర్లు అనే ఆటో డ్రైవర్ తన ఆటోతో సైదాపురంలో వస్తుండగా అప్పుడే సైదాపురం ఎస్ఐ క్రాంతి కుమార్ ఆటో ఆపి డాక్యుమెంట్స్ పరిశీలించగా తనవద్ద అన్ని డాక్యుమెంట్స్ వున్నా పొల్యూషన్ సర్టిఫికెట్ లేదని 1535 రూపాయలు చలానా విధించారని సరే చేసేది ఏముంది అని కట్టుకుందామని ఆటో తీసుకుపోతుండగా డబ్బులు కట్టి తీసుకు పోవాలని అప్పటివరకు ఆటో ఇక్కడే పెట్టి వెళ్లాలని ఆర్డర్ వేయడంతో చేసేది ఏమిలేక చేతిలో డబ్బులు లేక తెలిసిన వారి వద్ద 1535 అప్పుగా తీసుకుని ఆన్‌లైన్‌లో చలానా చెల్లించి ఆటో తీసుకున్నానని ఓ పూట డబ్బులు కోసం అందరినీ అడుక్కోవాలిసి వచ్చిందని, ఆడవారికి బస్సులో ఉచిత టికెట్ పెట్టాక ఆటో రోజంతా నడిపినా 500 వందలు కూడా రావడం లేదని, డ్యూలు కూడా కట్టుకునే స్థితి లో లేనని 1535 ఫైన్ వేయడమే కాక డబ్బు కట్టి ఆటో తీసుకుపో అనడం ఏంటని సైదాపురం అరుందతీయ వాడకు చెందిన నక్కి బోయిన వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో సైదాపురం ఎస్ఐ తమ మీద అనవసరంగా పగ పెంచుకున్నారని దానికి కారణం ఇటీవల తన భూమి పై వేరే వారు కోర్టుకు వెళ్లడం కేసులు పెట్టడంతో ఈ వ్యవహారంలో తాను పొలంలో ఉండగా సైదాపురం ఎస్సై క్రాంతి కుమార్ అక్కడకు వచ్చి తనని పొలం వదిలేయాలని బెదిరించాడని ఎస్ఐ మాట వినక పోవడంతోని అంతు చూస్తా, సమయం వచ్చినప్పుడు నీ సంగతి తెలుస్తా అంటూ బెదిరించాడని సైదాపురం ఎస్ఐ వలన తమకు ప్రాణ హాని ఉందని అనవసరంగా మాపై కేసులు నమోదు చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఈ విషయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్సులో కూడా ఇచ్చామని రాపూరు సీఐ పిలిచి మాట్లాడారనీ కానీ సైదాపురం ఎస్ఐ ఏదో ఒక విధంగా తమని వేధించేలా చూస్తున్నాడని ఇందులో భాగంగా 1535 రూపాయలు చలనా వేసి ఆటో ఆపేశాడని బాధితుడు నక్కి బోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. గతంలో 90 రోజుల్లో గా చలానాలు కట్టుకునే అవకాశం ఉండేది. కానీ కొత్త



నిబంధనల ప్రకారం చలానా విధించిన తర్వాత 45 రోజుల్లోపు చలానా కట్టుకునే అవకాశం ఉంది. సైదాపురం ఎస్ఐ క్రాంతి కుమార్ వ్యక్తిగత కక్షతోనే డబ్బులు కట్టి వాహనం తీసుకోపో అని చెప్పారా అనేది ఆయనకే తెలియాల్సి ఉంది. ఏది ఏమైనాప్పటికీ ఉన్నత అధికారులు ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని బాధితుడుతోపాటు వాహన చోదకులు కోరుతున్నారు.

## ఆత్మకూరుకు పట్టణశోభ యోగం ఎన్నటికో..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు అనాదిగా పట్టణం. నాడు తాలూకాకేంద్రం, నేడు రెవిన్యూ డివిజన్‌కేంద్రం. మెయిన్‌రోడ్డును గతం లో మంత్రి ఆనం చొరవతో విస్తరించారు. సెంట్రల్‌లైటింగ్, డివైడర్లు ఏర్పాటు మంచి విద్యా, వైద్య సదుపాయాలు కల్పించి అధునాతన భవనాలు నిర్మించారు. వ్యాపారసంస్థలు ఆధునీకరించారు. అన్నిశాఖల కార్యాలయాలు, జిల్లా ప్రభుత్వ వైద్యశాల. డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదు. పంట కాలు వలు కూడా పూడిపోయి ఉన్నాయి. రోడ్లమీద గోవులు, మేకలు, కుక్కలు, సంచరిస్తుంటాయి. పట్టణ నడిబొడ్డున మున్సిపల్ బస్టాండును అధునాతనంగా నిర్మించినా అక్కడ కనీసవసతులు లేవు. త్రాగునీటికి ఇబ్బంది పడుతుండగా నిత్యాన్నదాత కంచిపరమేశ్వరరెడ్డి త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. అక్కడ ఫలహారశాలకానీ, హొటల్‌కానీ లేవు. పట్టణంలో ఒక తిప్ప ఉండగా ఆతిప్పపై పలు ప్రభుత్వ కార్యాల యాలు, నివాస గృహాలు ఉండగా పట్టణాన్ని రాత్రివేళ ఊరివెలుపలినుండి చూస్తుంటే లైటింగ్‌తో ఆకరణీయంగా కన్పిస్తుంటుంది. కానీ పట్టణంలోకి వస్తే ఆశోభ కానరావడం లేదు. చెరువువద్ద సుందరీకరణకు మంత్రి ఆనం చర్యలు తీసు కోనున్నారు. కానీ పట్టణంలో ఇతర పట్టణాల్లోలాగా ఆకర్ష ణీయంగా షోరూమ్‌లు, హొటళ్లు ఏర్పాటుచేసుకునే పరిస్తితి లేదు. మరో వైపు ఎండోమెంట్ స్థలం ఉన్నందున దుకాణాల ఏర్పాటుకు వీలుకావడంలేదు. పట్టణంలోని కొన్నిప్రాంతాల్లో గతంలో పొలాలుగా ఉన్నవాటిని పలువురు స్థలాలుగా కొనుగోలు చేసి అధునాతన భవనాలు నిర్మించుకున్నారు. అధికారులు చొరవ చూపి వక్ఫ్, ఎండోమెంట్ స్థలాలను కొంతమేరకు భవనాల నిర్మాణాలకు అనుమతి సాధిస్తే మెయిన్‌రోడ్డు సుందరంగా ఆకర్షణీయంగా మారగలదని పలువురు భావిస్తున్నారు.

# దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న కాలనీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పట్టణంనుండి నెల్లూరుపాళెం మార్గంలో ఉన్న వీవర్స్‌కాలనీ అనాదిగా సమస్యలతో సతమతమవుతున్నా పాలకులెవ్వరూ పట్టించుకోవడం లేదని, దశాబ్దాలతరబడి నిర్లక్ష్యానికి గురవుతుందని కాలనీకి చెందిన వారంతా వాపోతున్నారు. ఈకాలనీలో ఆక్రమణదారులు, రోడ్డువెంబడి వ్యాపారులు మాత్రం అధునాతన భవంతులు నిర్మించుకోగా చేనేత కార్మికులు మాత్రం గతంలో ప్రభుత్వం ఇచ్చిన చిన్నపాటి ఇళ్ళలో ఉంటుండగా ఆ ఇళ్ళు శిధిలావస్థకు చేరుకున్నాయని, మరమ్మత్తులు చేయించాలని వారు దశాబ్దాలతరబడి మొరపెట్టుకుంటున్నా పట్టించుకుంటున్న నాధుడే లేరు. పాతికేళ్ళ క్రితం అక్కడ చేనేత కార్మికులకు ప్రభుత్వం చిన్నపాటి గృహాలను మంజూరుచేయగా వారు నిర్మించుకున్నారు. ఆ చిన్న ఇళ్ళలో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న పరిస్థితిని గమనించిన అప్పటి ఆత్మకూరు శాసనసభ్యులు డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా ఉంటూ ఆ సంస్థ ద్వారా చేనేతకార్మికులు మగ్గాల ఏర్పాటుకు ఆర్థికసాయమందించారు. ఈకాలనీలో రోడ్లు మట్టిరోడ్లకే పరిమితం కాగా డ్రేనేజి కాలువలు లేవు., అసలే లోతట్టు తేలికనేలలో ఈ కాలనీ ఏర్పాటైనందున చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు బురదమయమై కాలుపెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంటుంది. ఇళ్ళలోకి కూడా నీరు చేరుతుంది. సైడుకాలువలు లేనందున ఆనీరు పొంగి రోడ్లపైనే పారుతుంటాయి. 50కుటుంబాల వారు ఉన్న ఈ కాలనీలో కనీస మౌళికవసతులు లేక కొందరు తిరిగి ఇతరప్రాంతాలకు నివాసాలు మార్చుకున్నారు. తమ కాలనీనుండి రోడ్డువెంబడి ఒక కిలోమీటరుదూరంలోని ఆత్మకూరు పట్టణానికి విద్యాభ్యాసం కోసం తమ పిల్లలు వెళ్ళడం అత్యంత ఇబ్బందిగా ఉంటుందని, ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని 15సంవత్సరాలుగా వారు కోరుతూనే ఉన్నా ఫలితం లేకపోయింది. గతంలో ఒక ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేయగా వారికి సౌకర్యంగా ఉండగా నూతన విద్యావిధానం అంటూ ఆ పాఠశాలను తీసివేశారు. గతంలో ఈ కాలనీ ఒక విచిత్ర పరిస్థితి ఎదుర్కొంటుండేది. కాలనీవాసుల ఓట్లు మాత్రం ఆత్మకూరు గ్రామపంచాయతీలో ఉండేవి. కాలనీ మాత్రం నెల్లూరుపాళెం పంచాయతీలో ఉండేది.దాంతో వారి సమస్యలు నెల్లూరుపాళెంవారు పరిష్కరించాలంటే ఓట్లువేసి ఆత్మకూరు పాలకులను ఎన్నుకున్నందున వారే పరిష్కరించాలని నెల్లూరుపాళెం పంచాయతీవారు అంటుండేవారు. అదేమాట ఆత్మకూరు పంచాయతీవారు కూడా చెబుతుండేవారు. 2012లో ఆత్మకూరు మున్సిపాలిటీగా ఏర్పడగా నెల్లూరుపాళెం పంచాయతీ కూడా ఈ మున్సిపల్ పరిధిలో చేరడంతో వీవర్స్‌కాలనీ కూడా మున్సిపాలిటీలో చేరింది. కానీ వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండగా కొంతమేరకు పరిష్కారమైంది. రోడ్లు, డ్రైనేజి, పాఠశాల, కాలనీగృహాలకు మరమ్మత్తులు, చేనేతకు సంబందించి మరమగ్గాలను సమకూర్చడం తదితరు సమస్యలు గురించి ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకోవాలని, పరిష్కార చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# కనుమరుగవుతున్న కళారూపాలు.. ఆదరణ తగ్గిన గంగిరెద్దులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో క్రమాణా ప్రాచీన కళారూపాలు కనుమరుగవుతున్నాయి. జానపదకళలు, ప్రాచీన సాంప్రదాయ కళలు, ఆటలు, క్రీడలు అంతరించిపోతుండగా రంగస్థల నాటకాలను ఆదరణ గణనీయంగా తగ్గింది. బుర్రకథలు, హరికథలు, ఒగ్గు కథలు, జానపద గేయాలాపనలు, జానపద నృత్యాలు కానరావడం లేదు. రంగస్థల నాటకాలకు ఆదరణ బాగా తగ్గిపోయింది. ఎంతో కొంత భక్తిచింతామణి రంగస్థల నాటకానికి ఆదరణ ఉండగా గత ప్రభుత్వం చింతామణి నాఠకప్రదర్శనను రద్దుచేసింది. దాంతో పలువురు కళాకారులు ఉపాధి కోల్పోయారు. తోలుబొమ్మలాటలు, వీధినాటకాలు, చెక్కభజనలు, యక్షగానాలు, అంతరించి పోయాయి. పండరిభజనలు, కోలాటాలు అక్కడక్కడా కన్పిస్తున్నాయి. గతంలోలాగా కబడ్డి, ఖోఖో, చెడుగుడు, బొంగరాలు, చెమ్మచెక్క, కుందుడుగుమ్ము, పరుగుపందాలు, గోలీలాటలు, బిళ్ళంగోడు, పులిజూదం, కోతికొమ్మచ్చి, చదరంగం, కూతాట, తదితర ఆటలు కానరావడం లేదు. ఇదిలా ఉండగా గంగిరెద్దులాటలు, గొబ్బెమ్మలు, కాటికపాపన్నలు, హరిదాసులు కూడా కానరావడం లేదు. వేములస్వామిగుర్రాలు కానరావడం లేదు. సంక్రాంతి సందర్భంగా హరిదాసులు, గంగిరెద్దులు, పగటివేషగాళ్ళు కానరావడం లేదు. ఆదివారం ఆత్మకూరుకు ఒక గంగిరెద్దుతో ఆ ఎద్దును ఆడించేవ్యక్తి రాగా ఆయనను పలకరిస్తే తమకు ఆదరణ బాగా తగ్గిందని, గతంలో తమ కుటుంబాలు గంగిరెద్దులాటల ద్వారా జీవనం సాగించేవారని, నేడు నిరాశాజనకంగా మారిందని, గంగిరెద్దుల కులస్థులమైన తాము ఇంకా కొందరం తమ వృత్తిగా కొనసాగిస్తున్నామని, తమ బిడ్డలు చదువువైపు మళ్ళించామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంకు చెందిన కొమ్మా వెంకటేశ్వర్లు గంగిరెద్దును అలంకరించుకొని ఇంటింటికొచ్చి ఎద్దును ఆడిస్తూ సంభావనలు అడుగుతుండగా జనాలు పెద్దగా స్పందించడం, తిలకించడం, సంభావనలు ఇవ్వడం కానరాలేదు. గతంలో గంగిరెద్దులతో గ్రామాల్లో కూడళ్ళలో రెండు ఎద్దులు రాముడు, సీత అంటూ వివాహం జరిపినట్లుగా ఆటలాడిస్తుంటే జనాలు గుమికూడి తిలకించేవారు. నేడు ఆ ఎద్దులతో ఇంటికి తిరిగి యాచన చేసే పరిస్థితి ఏర్పడింది. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కాపురంలో తమ కులస్థులం 300కుటుంబాలవారం ఉన్నామని, తమ తరంవారం మాత్రం నెల్లూరు,ప్రకాశం, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తూ అరాకొరగా గంగిరెద్దులతో సంభావనలు స్వీకరించి వెళుతున్నామని, ఆశించినమేరకు ఫలితం ఉండడం లేదని ఆయన వివరించాడు. ప్రభుత్వపరంగా ఉత్సవాల్లో తమ గంగిరెద్దుల ప్రదర్శనలు ఏర్పాటుకు అవకాశం కల్పిస్తే తమకు తగినవిధంగా జీవనోపాధి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఏడాదిలో 75శాతం రోజులు స్వగ్రామం వదిలి వివిద ప్రాంతాల్లో గంగిరెద్దులతో ఆటలాడిస్తుండేవారమని, నేడు ఆపరిస్థితి లేదని, వృత్తిని వదులుకోలేక కొంతమేరకు కొనసాగిస్తున్నామని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



# కాకుపల్లిలో 5లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు

## రచ్చబండను ప్రారంభించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కాకుపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రచ్చబండను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా సాగుతున్నాయన్నారు. అలాగే సంవత్సర కాలంలో ఇంత మంచి చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువనేత, రాష్ట్రమంత్రి నారా లోకేష్, మున్సిపల్ శాఖ రాష్ట్రమంత్రి పొంగూరు నారాయణకి నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి కోరారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి, గ్రామ ఉప సర్పంచ్ సాల్మన్, ఏఎంసీ డైరెక్టర్ కాకుపల్లి శివకుమార్, టీడీపీ నాయకులు కోసూరు కేశవులు, ఉప్పల ఈశ్వరయ్య, మహేందర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, కనిమేల రమణయ్య, వేణు, మోహన్ రావు, కోటేశ్వరరావు, శ్రీను, సూర్యం, రణదీప్, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణ, రాము గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో రంగారావుకి ఘన సన్మానం



నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా ఎంపికైన సీనియర్ న్యాయవాది మాజీ వేలూరు రంగారావును స్థానిక తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. లెమన్ ట్రీ అధినేత హరి ప్రసాద్, రాఘవరెడ్డి సౌజన్యంతో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200మంది వాకర్స్, నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టు అడ్వకేట్ హరినాథ్‌రెడ్డి, మిత్రులు శ్రేయోభిలాషులు విచ్చేసి రంగారావును ఘనంగా సత్కరించారు. ఈ అపూర్వ గౌరవానికి స్పందిస్తూ తాను న్యాయవాద వృత్తిని 1990 నుంచి నిర్వహిస్తూ అనేక పదవులను అధిరోహిస్తూ రెండవసారి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని రంగారావు పేర్కొన్నారు. ఈ స్థాయికి రావడానికి తన మిత్రులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహాయ సహకారాలు తనకెంతో ఉపయోగపడ్డాయని ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తన జీవితకాలంలో పలువురు మిత్రులు వాకర్స్ స్నేహభావంతోనే ఈ అభివృద్ధిని సాధించానని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా వాకర్స్ మిత్రులు, నెల్లూరు ప్రజానీకానికి ఎటువంటి లీగల్ సమస్యలున్నా తాను సహాయ సహకారాలు అందిస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పాబోలు సత్యం, కార్యదర్శి స్నేహ సురేష్, గాలి రఘురాం నాయుడు, బాసం శేషగిరి, బుర్ర వెంకటేశ్వర్లు, దోర్నాల హరిబాబు, రఘురాం ముదిరాజ్, సేగు రమేష్, తిరుపతి నాయుడు, అనంతరామారావు, నరసింహం, హరికృష్ణ, మెంటా రామారావు వసుంధర దేవి, పలువురు మహిళా వాకర్స్ ఫ్రెండ్స్ వాకర్స్, స్మైల్ వాకర్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చేనేత కార్మికుల సమస్యల కోసం అధ్యయన యాత్ర



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : చేనేత పరిరక్షణకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా చేనేత అధ్యయన యాత్రలో భాగంగా ఆదివారం నెల్లూరు రూరల్ మండలంలోని ములుమూడి, సౌత్ మోపూర్, సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలోని తాడిపర్తి గ్రామం మీదుగా ఈ యాత్ర కొనసాగడం జరిగింది. ఈ అధ్యయన యాత్రలో భాగంగా చేనేతలు పడుతున్న కష్టాలను వాళ్ల నుండి సలహాలు, సూచనలను అడిగి తెలుసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చేనేతలకు రావాల్సిన బకాయిలు గత పది సంవత్సరాలుగా 127.85 లక్షలు ప్రభుత్వం నుండి రావాల్సి ఉన్నది. ఈ బకాయిలు వెంటనే చెల్లించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని కోరుకుంటున్నారు. రాబోయే కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో రెండు వేల కోట్ల రూపాయలు ప్రవేశపెట్టాలని చేనేత కార్మికులు చేనేత నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకుడు పముజుల దశరథ రామయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి, చేనేత నాయకులు ఆకురాతి లక్ష్మీకాంతం గూడా శ్రీనివాసులు, పిచ్చుక శ్రీనివాసులు, గూడా శ్రీనివాసులు, చవడం హరి పముజుల వెంకటరమణయ్య, జిల్లా చేనేత సహాయ కార్యదర్శి మన్నెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ నిర్వహణ

**▸ మీకోసం.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**కార్యక్రమం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మూడో విడత ముత్తుకూరులో రీ సర్వే

**▸ తహసిల్దారు స్వప్న**



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మూడో విడతలో ముత్తుకూరు గ్రామపంచాయతీలో భూముల రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమాన్ని ఈనెల ఆరో తేదీన రైతుల సమక్షంలో నిర్వహిస్తుందని మండల తాసిల్దార్ స్వప్న తెలియజేశారు. ఆదివారం ఆమె మాట్లాడారు. భూముల సర్వే విధానంలో రైతులు దగ్గర ఉండాలని తాసిల్దార్ సూచించారు. భూముల సర్వే అప్పుడు రైతులు అందుబాటులో ఉండడంవల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని తాసిల్దార్ తెలియజేశారు. సర్వే చేసే సమయంలో భూములు కలిగిన రైతులు హక్కు హక్కు పత్రాలతో పాటు ఆధార్ జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని తహసిల్దారు రైతులకు తెలిపారు. భూములు సర్వే ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కోత

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరంలోని 33/11 కేవీ ఎంజీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్స్, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు రోడ్డు వెడల్పు కారణంగా ట్రాన్స్‌ఫార్మర్స్ షిఫ్టింగ్ పనుల కారణంగా జెవిఆర్ కాలనీ, లక్ష్మీ నరసింహ పురం, పొదలకూరు రోడ్డు సర్కిల్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8:00 నుండి సాయంత్రం 5:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్ట్ టోర్నీలో నెల్లూరు టీం విజయం

నెల్లూరు, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జెశాప్) ఆధ్వర్యంలో అనంతపురం వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో తూర్పు గోదావరి టీంతో తలపడిన నెల్లూరు జట్టు విజయం సాధించింది. నెల్లూరు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. నెల్లూరు టీం నందకిషోర్ 1, సయ్యద్ తన్వీర్ 15 బంతుల్లో 26 పరుగులు, సాయి 27 బంతుల్లో 26 పరుగులు, సి.సునీల్ 8బంతుల్లో 8పరుగులు, జనార్ధన్ 16బంతుల్లో 17 పరుగులు, నాని 17 బంతుల్లో 27 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తూర్పు గోదావరి జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 106 పరుగులు చేసి 6 వికెట్లు నష్టపోయా ఓటమిగి చవి చూశారు. తూర్పుగోదావరి టీం బదీష్ 18 బంతుల్లో 17 పరుగులు, మోడియం ప్రసాద్ 9 బంతుల్లో 8 పరుగులు, రామ్ ధనుంజయ్య 12 బంతుల్లో 14 పరుగులు, రవితేజ 32 బంతుల్లో 43 పరుగులు, శివకిషోర్ 13 బంతుల్లో 11 పరుగులు, పొలిశెట్టి వెంకట్ 3 బంతుల్లో 2 పరుగులు తీసి ఓటమిని చవిచూశారు.